# జనవరి - 2014

# రాశిఫలాలు

# కుంభం

**మొదటి వారం :** సన్నిహితులతో కలిసి సంతోషంగా గడుపుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు అమలు చేస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. నూతన అవకాశాలు లాభిస్తాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ఎంతోకాలంగా వేధిస్తున్న దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి.జీవితభాగస్వామి నుండి  సహాయసహకారాలను అందుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగులలో ఆర్థిక ప్రయోజనాలు ఉంటాయి. రాజకీయ కళారంగాల వారికి పదవీయోగం, సన్మానాలు, సత్కారాలు పొందుతారు. నిత్యం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవిని పూజించండి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్వదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**రెండవ వారం :** ఇంతకాలం పడ్డ శ్రమ ఫలిస్తుంది. పనులు సాఫీగా సాగుతాయి. సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. నూతన ఉద్యోగ, విద్యావకాశాలు లాభిస్తాయి. వాహనాలు ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ప్రత్యర్థులు మిత్రులుగా  మారి చేయూత నందిస్తారు. వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగులకు కలిసి వచ్చే కాలం. పారిశ్రామిక, కళారంగాల వారికి అనుకూలం. దూర ప్రాంత ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు.  నూతన ఒప్పందాలు కుదుర్చుకునేటప్పుడు సాంకేతికపరమైన అంశాలపట్ల జాగ్రత్త వహించండి.

**మూడవ వారం :** మీకు ఇష్టం లేకపోయినా ప్రయోజనాల పరిరక్షణకు తలవంచాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. స్వల్పకాల పరిస్థితుల వలన సహాయ సహకారాలను అందుకుంటారు. మౌఢ్యమి ప్రభావం వలన ముఖ్య విషయాలలో స్తబ్దత చోటు చేసుకుంటుంది. ఆదాయ వ్యయాలలో సమతుల్యతను సాధించడానికి మీరు చేసే ప్రయత్నాలు కలిసి వస్తాయి. చెవి, ముక్కు, గొంతు సంబంధితమైన చిన్న చిన్న ఇబ్బందులేర్పడతాయి.  పరపతి ఉపకరిస్తుంది. మీతో ఏకీ భవించే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. నిత్యం సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పూజించండి.

**నాలుగవవారం :** ఈ వారంలో  గతంలో ఒకరికిచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోవడానికి మీరు చేసే కృషి ఫలిస్తుంది. దూరప్రయాణాలను వాయిదా వేయడం మంచిది. సంతతి విషయమై చింతించవలసిన అవసరం ఉండదు. మీ మీద అధికారులకు చాడీలు చెప్పే ఓ వర్గం వలన తాత్కాలికంగా ఇబ్బందులను ఎదుర్కొంటారు. వృత్తి, వ్యాపారాల పరంగా సానుకూలమైన ఫలితాలు గోచరిస్తున్నాయి. క్రయవిక్రయాలు సాగించేటప్పుడు జాగరూకతతో మెలగండి. నిత్యం సర్వదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# ఫిబ్రవరి - 2014
# రాశిఫలాలు
## కుంభం

**మొదటి వారం :** ఆర్థిక సర్దుబాట్లను నేర్పుగా చేసుకోగలుగుతారు. అనతి కాలంలో ప్రారంభించబోయే నూతన కార్యక్రమాలకు గాను మితంగా శ్రమిస్తారు. ఒక విషయంలో ఇంతకాలం చోటు చేసుకున్న స్తబ్దత సడలుతుంది. ప్రత్యర్థి వ్యూహాలను అమలు పరుస్తారు. ఎవరినీ ఏ సహాయం అర్థించకుండా స్వయంగా మీపనులను మీరే పర్యవేక్షించుకుంటారు. గతంలో మీరు చేసిన తాలూకూ కృషి ఫలితాలను ఈ వారం అందుకుంటారు. వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా చెప్పుకోదగిన ఒడిదుడుకులేవీ చోటు చేసుకోవు. జీవితభాగస్వామితో భేదాభిప్రాయలు ఏర్పడే సూచనలున్నాయి. నాగసింధూరం ధరించండి.

**రెండవ వారం :** కొత్త విషయాలు గ్రహిస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. చర్చలలో పురో గతి కనిపిస్తుంది. మీ మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుని ముందుకు సాగుతారు. పెట్టుబడు లలో లాభాలు పొందుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రముఖులను కలుసుకుని ముఖ్యమైన విషయాలను చర్చిస్తారు. దూరప్రాంత ప్రయాణ యత్నాలలలో సాంకేతిక లోపాలు చోటు చేసుకుంటాయి. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి.

**మూడవ వారం :** చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి. చిన్ననాటి మిత్రులను కలుసుకుని ఉల్లాసంగా గడుపుతారు. బంధువులనుండి కీలక సమాచారం అందుకుంటారు. మీ ప్రయత్నాలు అనుకూలంగా సాగుతాయి.వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సోదర వర్గానికి సహాయ సహకారాలు అందిస్తారు. భూములు, గృహం వాహనాలు కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. వివాదాలకు దూరంగా ఉండండి. అన్య భాషలు నేర్చుకొనడానికి మీరు చేసే యత్నాలు ఫలిస్తాయి. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరిం చండి.

**నాలుగవ వారం :** ఇంటా బయటా అనుకూలమైన వాతావరణం ఉంటుంది. కొత్త మిత్రులు పరిచయమవుతారు. చర్చలు ఫలిస్తాయి. అందరిలోనూ ప్రత్యేక గౌరవం పొందుతారు.విద్యా, ఉద్యోగావకాశాలు లభిస్తాయి. బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు రాగలవు. రాజకీయ కళారంగాల వారికి యోగదాయకంగా ఉంటుంది. షేర్లు, భూముల క్రయవిక్రయాలు లాభసాటిగా సాగుతాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.వ్యక్తిగత ఋణాలు మంజూరవుతాయి. ఒక వర్గానికి ఉద్దేశ్య పూర్వకంగానే దూరంగా ఉంటారు. అందుకు గల ప్రత్యేక కారణాలు మీకు తప్ప ఇతరులకు తెలియవు.

# మార్చి - 2014

# రాశిఫలాలు

## కుంభం

**మొదటి వారం :** పని విభజనను చేస్తారు. నూతన ఆదాయ, మార్గాలను అన్వేషిస్తారు. మీ పరపతిని పెంచుకోవడానికి చేసే యత్నాలు పెద్దగా ఫలించవు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. అవిశ్రాంతంగా శ్రమించడం వలన వత్తిడికి లోనవుతారు. మీ సన్నిహితులు మీపరిధులలో లేని పనులను చేసి పెట్టమని మొహమాటాలతో ఇరుకున పెడతారు. ఆదాయ వ్యయాలపైన దృష్టిని సారిస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదాలలో ఉంటాయి. ఏకపక్ష నిర్ణయాలు తొందరపాటు వాగ్దానాలు చోటు చేసుకుంటాయి. అర్ధంలేని ఆలోచనలు విసుగుపుట్టిస్తాయి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం చెప్పదగినది.

**రెండవ వారం :** వివాహాది శుభకార్యాలు సానుకూల పడతాయి. ప్రతిష్టను నిలబెట్టుకుంటారు. కుటుంబ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తారు. ఒకే సమయంలో అనేకమైన పనులను చక్కబెట్టుకోవలసిన స్థితి ఏర్పడినప్పటికీ సన్నిహిత వర్గం అందుబాటులో ఉండటం వలన పెద్దగా ఇబ్బంది పడరు. గతంలో పొదుపు చేసిన ధనాన్ని ఈవారంలో ఒక శుభకార్య నిమిత్తం ఖర్చు చేస్తారు. నూతన వస్త్రాభరణాలను కొనుగోలు చేస్తారు. డాంభికానికి దర్పానికి ప్రాముఖ్యతనిస్తారు. నూతన వ్యాపారాలను ప్రారంభిస్తారు. రహస్య వ్యూహాలను అవలంబిస్తారు. నిత్యం తెల్లజిల్లేడు వత్తులతో దీపారాధన చేయడం మీకు చెప్పదగినది.

**మూడవ వారం :** ఆర్థిక లావాదేవీలు నిరాశ కలిగిస్తాయి. బాధ్యతాయుతంగా వుంటారు. నూతన పెట్టుబడుల విషయాలలో తొందరపాటు వద్దు.ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. నిత్యం లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయడం చెప్పదగిన సూచన. దూరప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. శుభవార్తలను అందుకుంటారు. నూతన వస్తు, వస్త్రాలను కొనుగోలు చేస్తారు. విదేశీయాన యత్నాలు ఫలిస్తాయి. స్వయం కృతాపరాధాలు చోటు చేసుకున్నప్పటికీ దైవానుగ్రహం రక్షిస్తుంది. వ్రాత పూర్వక ఒప్పందాలను అనుకున్న విధంగా చేసుకోగలుగుతారు.

**నాలుగవ వారం :** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. కోర్టు కేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. నిత్యం నాగసింధూరం ధరించటం అన్ని విధాలా శ్రేయస్కరం. విదేశీ పర్యటనలు ఉంటాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. ఆధ్యాత్మిక సాంప్రదాయ కార్యక్రమాలలో పాల్గొంటారు. సంతాన పురోభివృద్ధిపైన దృష్టిని సారిస్తారు.

# ఏప్రిల్ - 2014

# రాశిఫలాలు

## <u>కుంభం</u>

**<u>మొదటి వారం</u>** ముఖ్యమైన వ్యవహారాలు ఆలస్యంగా పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. నూతన పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. నిత్యం అష్టగణపతి పీఠాన్ని సిద్ధగంధంతో పూజించండి. బంధువుల నుండి శుభవార్తలను అందుకుంటారు. సన్నిహితుల ప్రోత్సాహం ఆశించిన స్థాయిలో లభించదు. ప్రత్యర్థుల విషయంలో జాగ్రత్తతో మెలగడం చెప్పదగిన సూచన. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. సంఘసేవా కార్యక్రమాలకు మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు. ఎడ్డెమంటే తెడ్డెమనే వారి వలన ఇబ్బందులేర్పడతాయి.

**<u>రెండవ వారం</u>** మిత్రుల నుండి సహాయం పొందుతారు. నూతన ఉద్యోగావకాశాలు లభిస్తాయి. సభలు సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు సమర్థవంతంగా ఎదుర్కొంటారు. అహంభావ ధోరణిని విడనాడి సహోద్యోగులతో స్నేహభావంతో మెలగడంమంచిది పన్నులను సకాలంలో చెల్లిస్తారు. వివాహాది శుభకార్యాలలో పాల్గొంటారు సమయానికి నిద్రాహారాలు ఉండవు. కొన్ని నిబంధలనలను అతిక్రమించవలసి వస్తుంది. పూజా కార్యక్రమాలను శ్రద్ధాభక్తులతో నిర్వహిస్తారు. ఒకరికి సహాయాన్ని అందించి మానసిక సంతృప్తిని పొందుతారు. కాలభైరవ రూపు ధరించండి.

**<u>మూడవ వారం</u>** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. దీర్ఘకాలిక సమస్యలకు గాను పరిష్కార మార్గాలు లభిస్తాయి. ముఖ్యమైన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి పథంలో ఉంటాయి. ఉద్యోగులకు కార్యాలయంలో అనుకూలమైన వాతావరణాన్ని గ్రహస్థితి సూచిస్తోంది. రాజకీయ కళారంగాల వారికి ప్రభుత్వపరంగా ఆహ్వానాలు అందుతాయి. నూతన ప్రయత్నాలలో పురోగతి ఉంటుంది. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. నిష్కారణమైన చికాకులు తప్పక పోవచ్చు. నిర్మాణ విషయాలు పరిశీలించుకుంటారు. ధార్మికపరమైన ఆలోచనలు చోటు చేసుకుంటాయి. నిత్యం నాగసింధూరం ధరించండి.

**<u>నాలుగవ వారం</u>** కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. దీర్ఘకాలిక ఋణాలు తీరతాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. నూతన విద్యా, ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ప్రత్యర్థి వర్గం బలహీన పడుతుంది. భూ వివాదాల నుండి బయటపడతారు. కొత్త వ్యాపారాలకు శ్రీకారం చుడతారు. వివాహ యత్నాలు ఫలిస్తాయి. చిన్ననాటి మిత్రులతో ఇష్టాగోష్టిని సాగిస్తారు. పెద్దవారికి సంబంధించిన విషయాలను పునఃపరిశీలించుకుంటారు. సెంటిమెంట్లకు ప్రాధాన్యతనిస్తారు. నిత్యం ఇష్టదేవతా సన్నిధిలో అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి.

# మే - 2014

# రాశిఫలాలు

## కుంభం

**మొదటి వారం :** దూరప్రాంత ప్రయాణాలు గాను తేదీలను ఖరారు చేసుకుంటారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలలో లాభాలు లభిస్తాయియ పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లుగా మీరు భావిస్తారు. శత్రువర్గాన్ని ఓ కంట కనిపెట్టి ఉంటారు. వ్యక్తిగత పురోభివృద్ధికి ఉపకరించే ఏ చిన్నపాటి అంశాన్ని కూడా నిర్లక్ష్యం చేయరు. చర్చలు, మంతనాలు, కుటుంబ వ్యవహారాలు వృత్తి, ఉద్యోగ వ్యాపారాది వ్యవహారాలతో క్షణం తీరిక లేకుండా కాలం సమానంగా పరుగులు పెడతారు. మనస్సు విశ్రాంతిని కోరుకున్నా.... పరిస్థితులు సహకరించవు. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో గృహంలోనూ, వ్యాపార కేంద్రంలోనూ ధూపం వేయడం చెప్పదగినది.

**రెండవ వారం :** ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. కొత్తవిషయాలు తెలుసుకుంటారు. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. మీ ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిని పొందుతారు. అనుకోని అతిథులను కలిసి ఆనందంగా గడుపుతారు. కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు. సేవా కార్యక్రమాలపై ఆసక్తి చూపుతారు. గృహ నిర్మాణాలు చేపడతారు. వృత్తి,వ్యాపారాలలో అనుకూల స్థితి ఉంటుంది. నూతన విద్యావకాశాలు లాభిస్తాయి. ఖర్చులు అధికంగా ఉంటాయి. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించండి.

**మూడవ వారం :** ముఖ్యమైన వ్యవహారాల్లో ఆచితూచి అడుగు వేయండి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. సన్నిహితుల నుండి సహాయ సహకారాలను అందుకుంటారు. నూతన విద్య, ఉద్యోగావకాశాలు లాభిస్తాయి. మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుని పనులు చక్కదిద్దుకుంటారు. వృత్తి, వ్యావారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. శక్తికంకణం ధరించండి. పారిశ్రామిక రాజకీయ రంగాల వారికి కొంత అనుకూలంగా ఉంటుంది. వివాహాది శుభకార్య యత్నాలు ఫలిస్తాయి.

**నాలుగవ వారం :** ఇష్టం లేకపోయినా ఇంతకాలం మీరు భరిస్తూ వస్తున్న ఓ వర్గాన్ని వదిలించుకోగలుగు తారు. ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. స్తంభించిన కార్యక్రమాలను తిరిగి ప్రారంభించడానికి మీరు చేసే యత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాలలో తనపర భేదం ఉండదన్న విషయాన్ని అనుభవ పూర్వకంగా తెలుసుకుంటారు. ఋణాలకు సంబంధించిన అంశాలు కీలకమవుతాయి. సహోదరీ వర్గానికి సహాయ సహకారాలను అందిస్తారు. అయితే మాట తీరు వలన స్వల్పమైన ఒడిదుడుకులను ఎదుర్కొంటారు. దీర్ఘాలోచనలు కొనసాగుతాయి. నిత్యం నాగసింధూరం ధరించండి.

# జూన్ - 2014

# రాశిఫలాలు

## <u>కుంభం</u>

**మొదటి వారం :** సంతాన విషయాలపైన ప్రధానంగా దృష్టిని కేంద్రీకరిస్తారు. కుటుంబ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటారు. మీ ముందు ఒకమాట, మీ వెనుక ఒక మాట చెబుతూ వస్తున్న వారి పట్ల అప్రమత్తంగా మెలగవలసి వస్తుంది. ఋణ యత్నాలు ఫలిస్తాయియ తాత్కాలికంగా చేసేనూతన వ్యాపారాలను ప్రారంభిస్తారు. మిత్రవర్గంలోని ఒకరితో విభేదం ఏర్పడుతుంది. ధనానికన్నా ఆత్మగౌరవానికి ప్రాముఖ్యతనిస్తారు. మొండితనాన్ని, పట్టుదలను కలిగి ఉంటారు. మిమ్మల్ని నిందారోహణలకు గురి చేస్తున్న వారిపై ప్రతిదాడికి దిగుతారు. నరఘోష అధికంగా ఉంటుంది. కాలభైరవ రూపు ధరించండి.

**రెండవ వారం :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. ప్రత్యర్థులు సమస్యలు సృష్టించినా వాటిని అధిగమించి ముందుకు సాగుతారు. తెల్లజిల్లేడు వత్తులతో నిత్యం దీపారాధన చేయండి. సోదరుల నుండి సహాయ సహకారాలను అందుకుంటారు. ఉద్యోగంలో స్వల్ప మార్పులు సంభవిస్తాయి. దూరప్రాంతాలలోని మీ వారి యొక్క యోగక్షేమాలను తెలు సుకుంటారు. క్రయవిక్రయాలలో తొందరపాటు వద్దు. కుటుంబ సభ్యులతో ముఖ్యమైన విషయాలుచర్చించి ఓ నిర్ణయానికి వస్తారు. అనధికార యత్నాలు, ప్రయాణాలను సాగిస్తారు. నాగసింధూరం ధరించండి

**మూడవ వారం :** విభేదాలతో, అపోహలతో ఇన్నాళ్ళు సాగిస్తూ వస్తున్న ఉద్యోగానికి స్వస్తి చెబుతారు. నూతన ఉద్యోగ యత్నం ఫలిస్తుంది. దైవ సంబంధితమైన కార్యక్రమాలలో పాల్గొంటారు. భాగస్వామ్య వ్యాపారాలలో చోటు చేసుకుంటున్న అవకతవకలను పరిష్కరించుకోగలుగుతారు. రావలసిన ఋణాలు మీరు చెల్లించవలసిన చెల్లింపులను బేరీజు వేసుకుంటారు. తగు విధంగా ప్రణాళికలు రూపొందించు కుంటారు. అనుకున్న పనులు పూర్తయ్యేవరకు మనస్సులోని మాటను ఎవరికీ చెప్పకూడదని భావిస్తారు. గోప్యతకు ప్రాధాన్యతనిస్తారు. నిత్యం తెల్లజిల్లేడు వత్తులతో దీపారాధన చేయండి.

**నాలుగవ వారం :** అనుకున్న పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. సెల్ఫ్ డ్రైవింగ్ విషయింలో జాగ్రత్తలు అవసరం. కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుంది. కొన్ని మొండి బాకీలు వసూలవుతాయి. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. ఉద్యోగులకు కొంతవరకు అనుకూలంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.సున్నితమైన మనస్తత్వం కలిగిన వారితో కలిసి ఓ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ పనులు సానుకూల పడతాయి. బంధువర్గంతో ఏర్పడిన విభేదాలు మరింత ఇబ్బందికరంగా మారకముందే తగు జాగ్రత్తలు పాటించండి.

# జూలై - 2014
# రాశిఫలాలు
# <u>కుంభం</u>

**మొదటి వారం :** చిన్ననాటి మిత్రుల నుండి శుభవార్తలను అందుకుంటారు. వివాహ, ఉద్యోగ యత్నాలు సాగిస్తారు. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు ఉద్యోగాలలో ఎదురైన ఒడిదుడుకులు తొలగి ఊరట చెందుతారు. ముద్రణా, ప్రచురణ వ్యాపార రంగాలలోనివారికి అనుకూలంగా ఉంటుంది. ప్రభుత్వపరమైన పనులు సానుకూల పడతాయి. పైరవీలను సాగిస్తారు. ఆహార,ఆరోగ్య నియమాలను పాటించడం చెప్పదగినది. విదేశాలు, విదేశీ వస్తువులు అమితంగా ఆకర్షిస్తాయి. అధిక ధనార్జనకు విదేశీయానమే మేలని భావిస్తారు.

**రెండవ వారం :** ఆర్థిక లావాదేవీలు ఊరట కలిగిస్తాయి. ఋణబాధలు తొలగుతాయి. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. చేపట్టిన పనులు అనుకున్న విధంగా పూర్తి కాగలవు. బంధువులను కలిసి సంతోషంగా గడుపుతారు. ప్రముఖులను కలుసుకుని ముఖ్యమైన విషయాలపై సంప్రదింపులు జరుపుతారు. మీరు చెప్పిందే వేదంగా ఉంటుంది.శత్రు వర్గం మరింత విజృంభించకుండా జాగ్రత్తలు తీసుకోగలుగుతారు. వాహనాలు, స్థలాలు గృహం కొనుగోలు యత్నాలు ముమ్మరం చేస్తారు. బాధ్యతలు నెరవేర్చి ప్రశంసలు పొందుతారు. నరఘోష అధికంగా ఉంటుంది. విద్యార్థులు అధిక శ్రద్ధను కనబరచ వలసి ఉంటుంది.

**మూడవ వారం :** ఈవారంలో కొన్ని విషయాలు వివాదాలతో కన్నా సామరస్యంగా వ్యవహరించడం వల్లనే పనులు సానుకూల పడతాయి. మరుగున పడిన సమస్యలు ఒక్కొక్కటిగా ముందుకు వస్తాయి. అయితే మీ ప్రతిభాపాటవాలను కనబరచి పరిష్కారమార్గాలను వెనువెంటనే అవలంబించగలుగుతారు. దూరప్రాంత ప్రయాణాలు వాయిదా వేసుకోవడం మంచిది. కీలకమైన వ్యవహారాలలో తీసుకునే నిర్ణయాలు పెట్టుబడులు, మదుపులు వంటి అంశాలను కూడా తాత్కాలికంగా వాయిదా వేయండి. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి.

**నాలుగవ వారం :** అపురూపమైన వస్తువులు సేకరిస్తారు. పెట్టుబడులకు తగిన సహాయం అందుకుంటారు. ముఖ్యమైన విషయాలు తెలుసుకుంటారు. వ్యవహారాలలో పురోగతి ఉంటుంది.ప్రముఖుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.స్థిరాస్తిని వృద్ధి చేసుకుంటారు. ఉద్యోగంలో చికాకులు తొలగుతాయి. కారణం లేకపోయినా మనస్సు మారుమూలలో అప్రశాంతత చోటు చేసుకుంటుంది. ప్రకటనలు లాభిస్తాయి. ప్రచార మాధ్యమాలకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. ఏదో సాధించాలి! ఎంతో చేయాలనే తపనను కలిగి ఉంటారు. కుటుంబంలోని అనైక్యతను సర్దుబాటు చేసుకోలేరు. నిత్యం నాగసింధూరం ధరించండి.

# ఆగస్టు - 2014

# రాశిఫలాలు

## కుంభం

**మొదటి వారం :** ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. దీర్ఘకాలిక ఋణాలు తీరతాయి. బాధ్యతలు సమర్థవంతం గా నిర్వహిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. సంఘంలో గౌరవం పెంపొందుతుంది. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ముందుకు సాగుతారు. విద్య, ఉద్యోగ యత్నాలు కలిసి వస్తాయి. ప్రయత్నాలు ఫలిస్తాయి.నూతన సంస్థలు, పరిశ్రమలు ప్రారంభిస్తారు. ముఖ్య విషయాలలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పిసినారులను, మొండివారని ఒప్పించడానికి మీరు చేసే యత్నాలు నల్లేరుమీద నడకలా సాగుతాయి. నిత్యం శ్రీ మహాలక్ష్మీదేవిని ఆరావళి కుంకుమతో పూజించడం చెప్పదగినది.

**రెండవ వారం :** స్వయం ఉపాధి పథకాలు లభిస్తాయి. సాంకేతికపరమైన కారణాల వలన అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. వివాహాది శుభకార్యాలను నిర్విఘ్నంగా పూర్తి చేయగలుగుతారు. క్రమశిక్షణకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. వివాదాస్పద వ్యవహారముల పరిష్కారమునకు మీరు చేసే కృషి ఫలిస్తుంది. ఆర్థిక పరమైన లావాదేవీలు లెక్కలు, టాక్సలకు సంబంధించిన విషయాలను పరిష్కరించుకుంటారు. ఉపయుక్తమైన పరిచయాలు చోటు చేసుకుంటాయి. మీలో లౌక్యం లోపించనంతవరకూ ఈవారం చెప్పుకోదగిన ఇబ్బందులేవీ చోటు చేసుకోవు. నిత్యం నాగసింధూరం ధరించండి.

**మూడవ వారం :** కాంట్రాక్టు పనులలో ప్రత్యక్ష పర్యావేక్షణ అవసరమవుతుంది. పోటీ పరీక్షలలో మంచి ఫలితాలను సాధిస్తారు. ముఖ్యులతో చర్చలు, సంభాషణలు భవిష్యకార్యక్రమాలకు సంబంధించిన అంశాలు సున్నితమైన అంశాలతో ముడిపడి ఉంటాయి. విజ్ఞాన సంబంధిత అంశాలపట్ల ఆకర్షితులవుతారు. రహస్యమైన ఒప్పందాన్ని కుదుర్చుకుంటారు. దాన,ధర్మాలు చేస్తారు. మిమ్మల్ని సహాయం అర్థించిన వారికి చేతనైన సహాయాన్ని చేస్తారే తప్ప నిరాదరణ పరచరు. చేతి వృత్తి పనివారికి అనుకూలంగా ఉంటుంది. రాజకీయ పరిచయాలు ఉపకరిస్తాయి. నిత్యం లక్ష్మీతామర వత్తులో దీపారాధన చేయండి.

**నాలుగవ వారం :** కోర్టు కేసులు వాయిదాలలో ఉంటాయి. మీకు రావలసిన ప్రయోజనాలను పోరాడి సాధించుకోవలసి వస్తుంది. ఇతరత్రా విషయాల ప్రభావం వృత్తి, వ్యాపారాల పైన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోగలుగుతారు. వ్యక్తిగత పురోభివృద్ధికి ఉపకరించే అవకాశాలు అందివస్తాయి. సద్వినియోగ పరచుకోండి. స్పెక్యులేషన్ ఎంతమాత్రమూ లాభించదు. ప్రజాసంబంధాలను వృద్ధిచేసుకోవడానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. సహోదర వర్గం వలన చికాకులు ఏర్పడతాయి. రచనా వ్యాసంగాలను సాగిస్తారు. స్వార్థ బుద్ధితో మీతో స్నేహం నటిస్తున్నవారిని గుర్తించి వారిని దూరంగా ఉంచుతారు.

# సెప్టెంబరు - 2014
# రాశిఫలాలు
## కుంభం

**మొదటి వారం :** జీవిత భాగస్వామి సహాయ సహకారాలను అందుకుంటారు. కొత్త పెడుబడులు అనుకూలం గా వుంటాయి. భూములకు సంబంధించి వివాదాలు తొలగుతాయి. నూతన ఒప్పందాలు కుదురుతాయి. వాహనాలు, ఆభరణాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. నూతన ప్రయత్నాలు సాగిస్తారు. వ్యాపారస్తులకు లాభాలు రొటేషన్ల రూపంలో ఉంటాయి. ఉద్యోగస్తులకు బదిలీల సూచన.రాజకీయ రంగ ప్రవేశం చేయాలనుకునే మీ ఆలోచనలు బలపడతాయి. భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. దూర ప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. మొండి బాకీలు వసూలవుతాయి.

**రెండవ వారం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. దీర్ఘకాలిక ఋణాలు కొంతవరకు తీరుస్తారు. ఆదాయ,వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. కార్యాలయంలో ప్రతికూల వాతావరణం నెలకొంటుంది. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి. సెల్ఫ్ డ్రైవింగ్‌పట్ల మెలకువ అవసరం. క్రమశిక్షణకు ప్రాధాన్యత నిస్తారు. సంతానంలో వస్తున్న మార్పులు ఆలోచింప చేస్తాయి. నాగసింధూరం ధరించండి.

**మూడవ వారం :** ఆర్థికపరమైన లావాదేవీలు సంతృప్తికరంగా సాగుతాయి. సన్నిహితుల నుండి ముఖ్యమైన సమాచారం అందుతుంది. కీలక వ్యవహారాలు పూర్తి చేస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. ఇంటాబయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది. దూరపు బంధువు లను కలిసి సంతోషంగా గడుపుతారు. తండ్రి తరపు నుండి ఆస్తిలాభం పొందే సూచన. కోర్టు వివాదాలు పరిష్కారమవుతాయి. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. పరిశ్రమలు, సంస్థల ఏర్పాటులో ఆటంకాలు తొలగుతాయి. ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు.

**నాలుగవ వారం :** ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ ఆర్థిక పరమైన సర్దుబాట్లను నేర్పుగా చేసుకోగలుగుతారు. మిమ్మల్ని మాయమాటలతో మోసగించాలనుకునే వారు భంగపడతారు. ప్రయాణాలలో వస్తు భద్రతపట్ల జాగ్రత్తలు అవసరం. సహనాన్ని, ఓర్పును కలిగి ఉండండి. ముఖానికి చిరునవ్వు ఇచ్చిన అందం చికాకు ఇవ్వదు. బంధుమిత్రులతో ఇష్టాగోష్టులు సాగిస్తారు. సాంప్రదాయ కార్యక్రమాలన ఉసాగిస్తారు. అర్థంలేని రాజకీయాలు చోటు చేసుకుంటాయి. విరుద్ధమైన ఆలోచనలు మానసిక సంతోషానికి గురి చేస్తాయి. వీసా పాస్ పోర్ట్ వంటి అంశాలు సానుకూల పడతాయి. సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి.

# అక్టోబరు - 2014
# రాశిఫలాలు
## కుంభం

**మొదటి వారం :** ఆర్థిక వ్యవహారాలలో ఒడిదుడుకులు ఏర్పడినా అధిగమిస్తారు. ఈవారం మీరు చేసే ప్రయత్నాలు నిదానంగా సాగుతాయి. వృత్తి,వ్యాపారాలలో స్వల్ప మార్పులు చోటుచేసుకుంటాయి. వివాదాలు, కోపతాపాలకు దూరంగా ఉండండి. అష్టగణపతి పీఠాన్ని నిత్యం సిద్ధగంధంతో పూజించండి. బంధువుల నుండి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలకు హాజరవు తారు. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు చేసుకుంటారు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. సభలు, సమావేశాలు నిర్వహిస్తారు.నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగిన సూచన.

**రెండవ వారం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. నిత్యం నాగసింధూరం ధరించడం చెప్పదగిన సూచన. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. చాకచక్యంగా వ్యవహరించి వ్యవహారాలు పూర్తి చేస్తారు. భూ వివాదాలు తీరి లబ్ది పొందుతారు. వృత్తి,వ్యాపారాలలో ఊహించని మార్పులు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. ధన,వస్తు, లాభసూచన. ప్రయాణాలు అలసటకు లోనుచేస్తాయి. చెవి,ముక్కు, గొంతు సంబంధిత ఇబ్బందులు చోటు చేసుకుంటాయి.

**మూడవ వారం :** మీ ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయి. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. సంఘంలో గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయి. వ్యాపారాలలో మెలకులవలు అవసరం. రాజకీయ పరిచయాల వలన లాభనష్టాలు సరిసమానంగా ఉంటాయి. వాహన యోగం పొందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. విలువైన వస్తువులు, ఆభరణాలుకొనుగోలు చేస్తారు. జీవితభాగస్వామి తో స్వల్ప విభేదాలు చోటు చేసుకుంటాయి. ఏసంగతీ తేల్చకుండా వాయిదా వేస్తూ వస్తున్న ఒక విషయంలో మీ నిర్ణయాలను స్పష్టంగా తేల్చి చెప్పవలసిన స్థితి ఏర్పడుతుంది.

**నాలుగవ వారం :** జీవితం ఒకే గాడిలో సాగుతున్నట్లుగా భావిస్తారు. కొత్తదనాన్ని కోరుకుంటారు. ఊహా లోకాలలో విహరిస్తారు. శారీరక, మానసిక శ్రమ అధికంగా ఉంటుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు మంచితో మీరు చేసే ఒక పనిని మీ ప్రత్యర్థి వర్గం చెడుగా ప్రచారం చేస్తుంది. సంతానాన్ని క్రమశిక్షణలో నడిపించడానికి గాను మీరు చేసే ప్రయత్నాలు మంచి ఫలితాన్నిస్తాయి. అదృష్టాన్ని ఎక్కువగా నమ్ముతారు. వార్తా పత్రికలలోని ఒక వార్త మిమ్మల్ని విస్మయానికి గురి చేస్తుంది. లీజులు, సబ్ లీజులు లైసెన్సులను పొడిగించుకోవడానికి గానుచేసే యత్నాలు కొంతవరకు పురోగమనంలో ఉంటాయి.

# నవంబరు - 2014
# రాశిఫలాలు
# కుంభం

**మొదటి వారం :** ముఖ్యమైన కార్యక్రమాలు నెమ్మదిగా పూర్తి కాగలవు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. స్థిరాస్థి వివాదాలు, కోర్టు కేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. ఓర్పు,నేర్పులతో ముఖ్య వ్యవహారాలు సానుకూల పరచుకునే యత్నాలు చేస్తారు. ఉద్యోగులకు బదిలీల సూచన. వ్యాపారాలలో స్వల్ప మార్పులు వుంటాయి. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి. నూతన వ్యక్తులు పరియమై మాట సహాయం అందిస్తారు. మీ మనస్సులోని మాటను ఇతరులకు తెలియనివ్వకుండా జాగ్రత్తపడతారు. నిత్యం ఎరుపురంగు వత్తులతో దీపారాధన చేయండి.

**రెండవ వారం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సన్నిహితులకు మీ వంతు సహాయం అందిస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంబంధ బాంధవ్యాలు మెరుగుపడతాయి. విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వివాహ, ఉద్యోగ యత్నాలు ముమ్మరం చేస్తారు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. స్థిరాస్థి వివాదాలు తీరిలబ్ది పొందుతారు. పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుసుకుంటారు. షేర్లు, భూముల క్రయవిక్రయాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. వాహన యోగం పొందుతారు.

**మూడవ వారం:** ప్రజా సంబంధాలు అధికంగా కలిగినటువంటి వ్యాపారస్తులకుఅనుకూలంగా ఉంటుంది. మీ ఆత్మగౌరవానికి మచ్చ తేవడానికి ప్రత్యర్థులు చేసే ప్రయత్నాలు ఫలించవు. సనాతన విద్యలపట్ల ఆసక్తిని కనబరుస్తారు. నరదృష్టి అధికంగా ఉంటుంది. వెన్నునొప్పి బాధిస్తుంది. ఒక సమస్య తీరితే మరో సమస్య పరిష్కరించుకోవలసి వస్తుంది. వివాహాది శుభకార్యాలలో పాల్గొంటారు. సౌందర్యసాధక చిట్కాలు పాటిస్తారు. నిష్కారణమైన వేధింపుల నుండి బయటపడటానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తారు. అష్టమూలికా గుగ్గిలంతో గృహంలోనూ, వ్యాపార కేంద్రంలోనూ ధూపం వేయండి.

**నాలుగవ వారం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కొత్త ఒప్పందాలలలో తొందరపాటు వద్దు. లక్ష్మీతామర వత్తులు అష్టమూలికా తైలంతో కలిపి నిత్యం దీపారాధన చేయటం చెప్పదగిన సూచన కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. వ్యవహారాలు నిదానంగా పూర్తి చేస్తారు. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. శుభకార్యాలలో పాల్గొంటారు. మీ మాటలకు వక్రభాష్యాలు చెప్పేవారు అధికంగా ఉంటారు. తగు జాగ్రత్తలు పాటించండి. మానవతా విలువలకు ప్రాముఖ్యతనిస్తారు.

# డిసెంబరు - 2014
# రాశిఫలాలు
## <u>కుంభం</u>

**మొదటి వారం :** పనులు మందకొడిగా సాగుతాయి. ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. బాధ్యతలు అధికమవుతాయి. అష్టగణపతి పీఠాన్ని నిత్యం సిద్ధగంధంతో పూజించండి. వృత్తి, వ్యాపారాలలో మార్పులు ఉంటాయి. ఉద్యోగులకు బదిలీల సూచన. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి కొంతవరకు అనుకూలంగానే ఉంటుంది.విందు, వినోదాలలో  పాల్గొంటారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి. ఉపయుక్తంలేని అంశాలు వారాంతంలో కాలహరణానికి కారణం అవుతాయి. కోర్టు, తీర్పులు, పంచాయితీలు, అలసటకు,ప్రయాసకు గురి చేస్తాయి.

**రెండవ వారం :** ఒకటికి రెండుసార్లు ఆలోచించి నిదానంగా అడుగులు వేయడం మంచిది. పలు రంగాలపట్ల మీకున్న అనుభవం ఉపకరిస్తుంది. వెనువెంటనే పూర్తవుతాయి అనుకున్న పనులు వాయిదా పద్ధతులలో సాగుతాయి. " కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం" అన్నచందంగా ఎవరికీ సర్ది చెప్పలేని పరిస్థితి నెలకొంటుంది. దైవం మీద భారం వేసి ఒక కీలక నిర్ణయాన్ని అమలు పరుస్తారు. సాధ్యమైనంత వరకు పెట్టుబడులను వాయిదా వేయడం మంచిది. విపక్షం చేస్తున్న విమర్శలను ఎదుర్కొనడా నికి కావలసిన ధైర్య సాహసాలను కలిగి ఉంటారు. నిత్యం నాగసింధూరం ధరించడం చెప్పదగినది.

**మూడవ వారం :** ఈ వారంలో కుటుంబ కలహాల కారణంగా వ్యవహారాలలో స్తబ్దత చోటు చేసుకుంటుంది. మానసిక వత్తిడి అధికమవుతుంది.సెంటిమెంటు వస్తు భద్రత పట్ల జాగ్రత్తలు అవసరం. స్త్రీలతో విభేదాలు ఏర్పడనంత వరకు చెప్పుకోదగిన ఇబ్బందులేవీ చోటు చేసుకోవు.  ఎదుటివారు చెప్పేది ఆసాంతం వినండి. తొందర పాటు మాటలు, పరుష సంభాషణలు తగాదాలు లాభించవు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఋణం చేయడం, ఋణం ఇవ్వడం రెండూ కలిసి రావు. సినీ,కళారంగాలలోని వారు వస్త్ర వ్యాపారస్తులు జాగరూకతతో మెలగవలసి ఉంటుంది. పుకార్లను నమ్మి అవే నిజమని భ్రమిస్తారు. నష్టం మాత్రం ఏర్పడదు.

**నాలుగవ వారం :** ఈ వారంలో  ఆదాయాన్ని మించిన ఖర్చులను గ్రహస్థితి సూచిస్తోంది. అర్థంలేని ఆలోచనలు కొనసాగుతాయి. ఎంతో సాధించాలని తపన పడతారు. పరిస్థితులు అనుకూలించవు. దురభ్యాసాల వైపు మనస్సు మళ్ళకుండా జాగ్రత్తలు వహించండి. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటమే పరోక్ష లాభంగా పరిణమిస్తుంది. వృత్తి, ఉద్యోగాల పరంగా ఉపయుక్తంలేని బాధ్యతలు పెరుగుతాయి. ఆహార, ఆరోగ్య నియమాలను ఎంతమాత్రం అశ్రద్ధ చేయవద్దు. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి. రుద్రకవచం పఠించండి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్వదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.